ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 05.08.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. నీట్ సమస్యపై విద్యార్థుల నిరసన సందర్భంగా జరిగిన పోలీసు చర్యల ఆరోపణలపై ప్రతిపక్షాల ఆందోళనతో లోక్ భలో ప్రతిష్టంభన ఈరోజు కొనసాగుతోంది. .
2. భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా చెప్పారు.
3. అస్సాం, మేఘాలయలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్' జారీ చేసింది.
4. అసాన్ వేదికగా జరుగుతున్న కొరియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో మహిళల సింగిల్స్ లో ఇషారాణి, తన్విశర్మ, శ్రియాన్షి సెమీఫైనల్స్ లోకి ప్రవేశించారు.

---------------------------

## LS-ADJOURN

నీట్ సమస్యపై విద్యార్థుల నిరసన సందర్భంగా జరిగిన పోలీసుల చర్యల ఆరోపణలపై ప్రతిపక్షాలు ఆందోళన చేయడంతో లోక్‌సభ ఈరోజు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ సమావేశమైనప్పుడు స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలను చేపట్టడానికి ప్రయత్నించారు, అయితే విద్యార్థుల నిరసనలపై జరిగిన పోలీసుల చర్యల ఆరోపణలను ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తారు. ఈ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నోత్తరాలు సజావుగా సాగేందుకు సహకరించాలని స్పీకర్ ఓం బిర్లా సభ్యులందరినీ కోరారు.

## S/B-Om Birla

అయినప్పటికి గందరగోళం కొనసాగడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.

**NSD**

--------------------------------

**RS - ADJOURN**

నీట్ సమస్యపై విద్యార్థుల నిరసనల సమయంలో జరిగిన పోలీసు చర్యల ఆరోపణలతో పాటు పలు అంశాలపై ప్రతిపక్షాలు ఆందోళన చేయడంతో రాజ్యసభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు సభ సమావేశమైనప్పుడు, ప్రతిపక్షాల గందరగోళం మధ్యే ఛైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ జీరో అవర్‌ను చేపట్టారు. జమ్ముకశ్మీర్‌కు చెందిన బీజేపీ ఎంపీ సత్ పాల్ శర్మ ఆర్టికల్ 370 రద్దును గుర్తుచేస్తూ, సరిగ్గా ఏడేళ్ల క్రితం ఇదే రోజున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇది జమ్ముకశ్మీర్ చరిత్రలో మాత్రమే కాకుండా దేశం మొత్తానికీ ఒక చారిత్రాత్మక దినమని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం జమ్ముకశ్మీర్‌ను అభివృద్ధి దిశగా కొత్త శిఖరాలకు చేర్చిందని, శర్మ అన్నారు. ప్రతిపక్షాల నిరసనలు కొనసాగడంతో, ఛైర్మన్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

**NSD**

--------------------------------

**RBI-GOVERNOR**

భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో దేశ ఆర్థిక వ్యవస్థ ఊహించిన దానికంటే మెరుగైన పనితీరు కనబరిచిందని ఆయన అన్నారు. ద్రవ్య విధాన ప్రకటనను విడుదల చేస్తూ మల్హోత్రా.. రెపో రేటును 5.25 శాతంగా మార్పు లేకుండా ఉంచాలని RBI నిర్ణయించినట్లు వెల్లడించారు. అలాగే, 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రిటైల్ ద్రవ్యోల్బణ అంచనాను గతంలో ఉన్న 5.1 శాతం నుండి 5 శాతానికి RBI తగ్గించినట్లు ఆయన పేర్కొన్నారు.

**NSD**

--------------------------------

## JAISHANKAR-UN REPRESENTATIVES

గ్లోబల్ సౌత్ ఆకాంక్షలను ప్రతిబింబించే సంస్కరణలు - ప్రస్తుత పరిస్థితులో అత్యంత ఆవశ్యకమని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పేర్కొన్నారు. భారత్ లో స్టడీ టూర్ నిమిత్తం పర్యటిస్తున్న 17 దేశాల ఐక్యరాజ్యసమితి శాశ్వత ప్రతినిధులతో డాక్టర్ జైశంకర్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సాంకేతికత, సముద్ర భద్రత, శాంతి పరిరక్షణ, అభివృద్ధి భాగస్వామ్యం, విపత్తు ప్రతిస్పందన వంటి అంశాలపై చర్చించినట్లు జైశంకర్ తెలిపారు.

**NSD**

-----------------------------

## SHIVRAJ- ETHANOL

ఇథనాల్ వ్యవసాయ రంగానికి ఒక గొప్ప అవకాశమని, ఈ విధానం వల్ల రైతులకు ఉపయోగకరంగా ఉండి, పంటకు సరైన ధర నేరుగా రైతుకు చేరుతుందని వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. న్యూఢిల్లీలో ఆల్ ఇండియా కిసాన్ కోఆర్డినేషన్ కమిటీ ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ చౌహాన్.... ఇథనాల్ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా రైతులకు ఆర్థికంగదా లాభదాయకంగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో రైతు నాయకులు ఇథనాల్‌కు మద్దతు తెలిపారు.

**NSD**

----------------------------------

## BJP-ARTICLE 370

ఈరోజు ఐదవ తేదీని బీజేపీ చారిత్రాత్మక దినంగా అభివర్ణించింది. ఆర్టికల్ 370 రద్దు చేసి ఏడు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా... రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగానే ఈ రాజ్యాంగ నిబంధనను రద్దు చేశామని తెలిపారు. సర్దార్ పటేల్ సంకల్పాన్ని ప్రతిబింబించేలా 2019లో హోంమంత్రి అమిత్ షా అవసరమైన చర్యలు తీసుకున్నారని చెప్పారు.

**బైట్ - గౌరవ్ భాటియా**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నేరస్థుల అప్పగింత జాతీయ ప్రాధాన్యతగా మారిందని భాటియా తెలిపారు. పరారీలో ఉన్న నేరస్తుల పై ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంబించిందని ఆయన చెప్పారు. 2019 నుండి 2026 వరకు 36 దేశాల నుండి 274 మంది పరారీలో ఉన్న నేరస్థులను దేశానికి రప్పించినట్లు భాటియా తెలిపారు.

**NSD**

---------------------------------

**AMRIT UDYAN- SUMMER ANNUALS**

రాష్ట్రపతి భవన్‌లోని అమృత్ ఉద్యాన్ సమ్మర్ యానివల్స్ ఈ నెల 16వ తేదీ నుండి ప్రజల సందర్శనార్థం తెరిచి ఉంచుతారు. ప్రజలు సెప్టెంబర్ 15 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ అమృత్ ఉద్యాన్‌ను సందర్శించవచ్చు.

నిర్వహణ పనుల నిమిత్తం ప్రతి సోమవారం అమృత్ ఉద్యాన్‌ను మూసివేస్తారు. అమృత్ ఉద్యాన్‌లోకి ప్రవేశం పూర్తిగా ఉచితం. జాతీయ క్రీడా దినోత్సవం ఆగస్టు 29 సందర్భంగా క్రీడాకారులకు, ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబర్ 5 సందర్భంగా ఉపాధ్యాయులకు అమృత్ ఉద్యాన్‌లోకి ప్రత్యేక ప్రవేశం కల్పించబడుతుందని రాష్ట్రపతి భవన్ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

---------------------------------

**IMD-WEATHER**

అస్సాం, మేఘాలయలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్' జారీ చేసింది. అరుణాచల్ ప్రదేశ్, బీహార్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాలలో కూడా ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది. రేపటి వరకు ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. అలాగే అండమాన్ నికోబార్ దీవులు, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, కేరళ,

మాహే, ఈశాన్య భారతదేశంలోని పలు ప్రాంతాలలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. అలాగే, రానున్న మూడు రోజుల పాటు కోస్తా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, తెలంగాణలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

--------------------------------

**DAY BADMINTON-KOREA MASTERS**

అసాన్ వేదికగా జరిగిన కొరియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో మహిళల సింగిల్స్ లో ఇషారాణి బారువా, తన్వి శర్మ, శ్రియాన్షి వాలిశెట్టి సెమీఫైనల్స్ లోకి ప్రవేశించారు. క్వార్టర్ ఫైనల్‌లో ఇషారాణి బారువా దక్షిణ కొరియాకు చెందిన లీ సో హీపై 18-21, 21-15, 7-21 తేడాతో విజయం సాధించగా, చైనాకు చెందిన ఆన్ కీ యువాన్‌ను 21-16, 21-15 తేడాతో తన్వి ఓడించారు. అలాగే చైనీస్ తైపీకి చెందిన యు పో పాయ్‌పై శ్రియాన్షి 21-15, 21-14 తేడాతో విజయం సాధించారు. పురుషుల డబుల్స్ లో భారత జోడీ కృష్ణ ప్రసాద్ గరగా, పృథ్వీ కృష్ణమూర్తి రాయ్ - థాయ్‌లాండ్‌కు చెందిన చలోఎంపోన్, వోర్రాపోల్ జంటను 21-16, 21-18 తేడాతో ఓడించి రెండో రౌండ్‌లోకి ప్రవేశించింది.

**NSD**

--------------------------------

**RIJIJU-CWG MEDALISTS**

గ్లాస్గోలో జరిగిన 2026 కామన్వెల్త్ గేమ్స్ లో రికార్డు స్థాయిలో ఏడు స్వర్ణాలు, మూడు రజత పతకాలను గెలుచుకున్న బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రయత్నాలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కొనియాడారు. న్యూఢిల్లీలో పతక విజేతలతో జరిగిన సమావేశంలో, అథ్లెట్లు కనబరిచిన అద్భుతమైన ప్రదర్శనకు మంత్రి అభినందనలు తెలిపారు. వారి అంకితభావం, క్రమశిక్షణ దేశవ్యాప్తంగా ఉన్న యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని మంత్రి అన్నారు.

**NSD**

**-------------------------------**

**BS::KAMINI DPP 5.08.2026**

**LS-ADJOURN**

The Lok Sabha has been adjourned till 2 PM following opposition uproar over several issues, including alleged police action during students' protest over NEET issue. When the Lok Sabha began its proceedings at 11 AM, Speaker Om Birla tried to take up the Question Hour, but the opposition members raised the issue of alleged police action during students' protest. The opposition members were demanding a statement from Union Home Minister Amit Shah on alleged police action during students' protests. Mr Birla urged all members to cooperate in smooth conduct of Question Hour. He said, Question Hour is an important part of the proceedings, which provides every member an opportunity to raise public issues. Expressing displeasure over the conduct of opposition members, Speaker said, displaying placards or engaging in sloganeering in the House, is not appropriate in a democracy. Mr Birla said that Parliament is meant for discussion, for raising questions, and for meaningful exchange of ideas.

**(S/B-Om Birla)**

As the pandemonium continued, the Lok Sabha was adjourned till 2 PM.

**<><>DIPENDRA/ANUPAM/1118**

**BS DP-I 05.08.2026**

**RBI-GOVERNOR (EARLY)**

Reserve Bank of India (RBI) Governor Sanjay Malhotra has said that country's economic growth continues to be supported by resilient demand and it remains world's fastest growing large economy. He said, country's economy has performed better than expected in April-June quarter of this fiscal. Presenting Monetary Policy statement, Mr. Malhotra said, RBI has decided to keep repo rate unchanged at 5.25 percent.

The RBI Governor said, West Asia conflict continues to challenge global economy by disrupting key trade routes. He said, RBI has lowered

CPI inflation projection to 5 percent from earlier estimate of 5.1 percent for financial year 2027.**Bhupendra/PTI/1026**

**BS DP-I 05.08.2026**
**BJP-ARTICLE 370 (EARLY)**

BJP has described 5th August as a historic day, marking the 7th anniversary of the abrogation of Article 370. Addressing a press conference in New Delhi, BJP Spokesperson Gaurav Bhatia said that the constitutional provision was revoked keeping with the spirit of the constitution. He said, although Article 370 itself began with the word temporary, no previous government had shown the will to revoke it. He said that Home Minister Amit Shah in the year 2019 took the necessary step that reflected the resolve of Sardar Patel.

**(Byte- Gaurav Bhatia)**

Mr Bhatia also said that extradition of fugitives has become a national priority under the leadership of Prime Minister Narendra Modi. He said that the government adopted a zero tolerance policy towards fugitive criminals. The BJP spokesperson said that 274 fugitives have been brought back to country from 36 countries from 2019 to 2026.

**AMAN/SHIVANG/1033 HRS**

**BS DP-I 05.08.2026**

**RIJIJU-CWG MEDALISTS**

Parliamentary Affairs Minister Kiren Rijiju today appreciated Boxing Federation of India's efforts for winning a record seven gold and three Silver medals at the Commonwealth Games 2026 in Glasgow. During an interaction with medalists in New Delhi, Mr Rijiju congratulated the athletes for their outstanding performances. The Minister said that their dedication, discipline and fighting spirit continues to inspire young sports persons across the country.

**RISHU/BHANU/ 1030 HRS**

**BS::JATIN DPP 05.08.2026**

**RS - ADJOURN**

Rajya Sabha has been adjourned till 12 noon following opposition ruckus over several issues, including alleged police action during students' protest over NEET issue. When the House met at 11 AM, Chairman CP Radhakrishnan took up Zero Hour amid opposition uproar.

BJP MP from Jammu and Kashmir Sat Paul Sharma recalled the abrogation of Article 370, saying it was carried out on this day seven years ago. He said, today is a historic day not only in the history of Jammu and Kashmir but also in the history of the entire nation. Mr Sharma said, the decision has brought Jammu and Kashmir on a path toward new heights of development. He said that for decades, Article 370 had kept Jammu and Kashmir isolated. Mr Sharma said that the abrogation of Article 370 marks a significant step in the history of India's unity and integrity. He added that today the benefits of every government scheme are reaching every resident of Jammu and Kashmir, which was not possible earlier.

BJP MP from Haryana Sanjay Bhatia expressed gratitude to Prime Minister Narendra Modi for giving Haryana India's first hydrogen train, which is also the first in Asia and the longest in the world. He said that before 2014, India often looked towards other countries and spoke about their achievements.

However, due to opposition protest, the Chairman adjourned the House till 12 Noon.

**<><>DIPENDRA/ANUPAM/1142 HRS**

**SHUKLA DP-I 05.08.2026**

**JAISHANKAR-UN REPRESENTATIVES**

External Affairs Minister Dr S Jaishankar has said reformed multilateralism reflecting aspirations of the Global South is the need of the hour as the global order transforms. Dr Jaishankar held an interaction with Permanent Representatives from United Nations from 17 countries, who are visiting India on a study tour. In a social media post, the External Affairs Minister said that the discussions touched upon technology, maritime safety, peacekeeping, development partnership and disaster

response.

**RISHU/0906 HRS**

**SHUKLA MP-I 05.08.2026**
**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued a red colour warning for heavy to very heavy rainfall with isolated extremely heavy rainfall over Assam and Meghalaya today. According to IMD, heavy to very heavy rainfall is expected over parts of Arunachal Pradesh, Bihar, Konkan, Goa, Madhya Maharashtra, Odisha, Sub Himalayan West Bengal, Sikkim, Uttar Pradesh and Uttarakhand for the day. The Met Department has forecast heavy rainfall over Delhi, Haryana, Chandigarh, Punjab, Himachal Pradesh, Jammu and Kashmir, Jharkhand and Madhya Pradesh till tomorrow. Similar weather conditions are expected over Andaman and Nicobar Islands, Chhattisgarh, Coastal Karnataka, South Interior Karnataka, Gangetic West Bengal, Kerala, Mahe, and parts of North East India during the period.

The weather agency also predicted thunderstorms accompanied by lightning and gusty winds over Coastal Andhra Pradesh, North Interior Karnataka, Tamil Nadu, Puducherry, Karaikal and Telangana for the next three days.

Meanwhile parts of Delhi witnessed light drizzle early in the morning. The IMD predicted generally cloudy sky with very light to light rainfall at many places of the national capital during the day.

**RISHU/0653**

**TRIPTI DP II 05.08.2026**

**DAY BADMINTON-KOREA MASTERS**

In Korea Masters badminton tournament, Isharani Baruah, Tanvi Sharma and Shriyanshi Valishetty have entered the Women's Singles Semifinals in Asan. Isharani Baruah defeated South Korean Lee So Hee 18-21, 21-15, 7-21 in the quterfinal, while Tanvi defeated An Qi Yuan of China 21-16,21-15 in the quartefinal. Shriyanshi came over Yu Po Pai of Chinese Taipei 21-15, 21-14. Other women shuttlers in action today will be Malvika Bansod, and Aakarshi Kashyap.

In the Men's Singles, former world No. 1 Kidambi Srikanth, Kiran George, Rounak Chouhan, Saneeth Dayanand and Tharun Mannepalli will play today.

In Men's doubles, unseeded Indian pair Krishna Prasad Garaga and Pruthvi Krishnamurthy Roy upset sixth seeds Chaloempon Charoenkitamorn and Worrapol Thongsa-Nga of Thailand 21-16, 21-18 to enter the second round.

**<<>>CB/NET/1122**

**SHUKLA MP-I**
**05.08.2026**

**AMRIT UDYAN- SUMMER ANNUALS**

The Summer Annuals of Amrit Udyan at Rashtrapati Bhavan will open for the public from 16th of this month. People can visit the Amrit Udyan till 15th of September. During this period, it will remain open from 10 AM to 6 PM, with the last entry at 5 PM. However, the Udyan will remain closed on all Mondays for maintenance. Entry to Amrit Udyan will be free of cost. Rashtrapati Bhavan in a statement said that special access to Amrit Udyan will be provided to sportspersons on National Sports Day on 29th of August and to teachers on Teachers' Day on 5th of September. The Garden trail will include Bal Vatika, Pulmeria Garden, Banyan Groove, Bonsai Garden, Babbling Brooks, Central Lawn, Long Garden, and Circular Garden. Entry and Exit for visitors will be from Gate No. 35, located near North Avenue Road. Visitors can book their slots online at Rashtrapati Bhawan website in advance and there will be no on-the-spot booking available.

**CB/ANAND/0508**